

# కానుగు చెట్టు

(పోతనామాత్యుని శ్రీ మహాభాగవతం పట్ల భక్తి ప్రపత్తులతో రాసిన గొప్ప కథ ఇది. పానుగంటి లక్ష్మీనరసింహారావు ఆధునికాంధ్ర సాహిత్య వచన శైలీ నిర్మాతలలో అగ్రగణ్యులు. ఆయన 'సాక్షి' వ్యాస పరంపరే అందుకు సాక్షి.

ఈ కథకు ఆయన కానుగు చెట్టు అని పేరు పెట్టారు. సుమారు 60 సంవత్సరాల క్రితం రాసిన కథ ఇది. కథ పేరు ఎంతో భావుకంగానూ, అత్యంతాధునికంగానూ ఉంది! 'సాక్షి' నుంచి ఈ కథ స్వీకృతం.

కానుగు చెట్టు అనే పేరులో ఏదో విశేషం ఉంది. అదేమిటో ఆలోచించి పది, పదిహేను వాక్యాలు రాసి పంపండి. ఉత్తమమైన వ్యాఖ్యలు కొన్నింటిని ప్రచురిస్తాము. నగదు బహుమతి కూడా పంపుతాము.

—ఎడిటర్.)

నక్క దోసకాయ యూరుగాయ' గోగుకూర పచ్చడి, బర్రె పెరుగు అంతే. అంతకంటె నక్కడ యేమి దొరకను? అవే పంచభక్ష్య పరమాన్నములు. ఇట్లనుదినము వేళపాళయని లేక కొర్నిపాటి సుబ్బరాజుగారన్న ప్రదాన మాచరించుచుండిరి. అన్నం జొన్నయన్నము. విస్తరి బొడ్డు మేడియాకువిస్తరి. ఉప్పు రాతియుప్పు. నీరు దిగుడుబావి నీరు. ఇప్పటి మాటయా...దాదాపు నూరేళ్ళ క్రిందటి మాట! ముప్పది సంవత్సరములిట్లు బ్రాహ్మణుడన్న ప్రదాన మొనర్చినాడు. మహానుభావుడు. నిగ్గర్వుడు.

అతని భార్య దుర్గమ్మ. ఎంద రతిథులు వచ్చినను వారి కందరకు బహు పరిశుభ్రంగా వండి, భర్త కుట్టి సిద్ధపరచి యుంచిన యాకులలో వడ్డించి, వారు సంతుష్టిగ భుజించిన తరువాత దాను భుజించును. ఇట్లొక్క దినమా? ఒక్క మాసమా? ఒక్క సంవత్సరమా? ముప్పదేండ్లనుండి చేయుచున్నది.

అతిథులకు సాయంకాలము మూడు గంటలు కాగానే ఆనపుగాయ దినములలో తంపటి వైచిన యనుప గుగ్గిళ్ళు. తెల్లజొన్న కంకుల దినములలో మొక్కజొన్న పొత్తుల కాలములో మొక్కజొన్న పొత్తులు,. ఇట్లు నే యే కాలములలో నేది వచ్చునో యది యల్పాహారము వారి యెదుట బెట్టి, తాను చేయునుపమంత గంటము చేత బుచ్చుకొని తాటియాకులపై భాగవతమో, హరివంశమో, మరేదియో సుబ్బరాజుగారు వ్రాసికొను చుందురు.

ఇట్టిది డెబ్బియో గ్రంథములో వ్రాసినాడు. కవీశ్వరు లాతనికి గన్నేరు గట్టినట్లుందురు. అతనికి పోతరాజుగా రన్న యపరిమిత భక్తి ప్రపత్తులు గలవు. ఒక నాడు తాను, భార్యయు బండుకొని యుండగా భార్య నిట్లు ప్రశ్నించెను.

"దుర్గా! పోతరాజుగా రెట్లుండురని నీ యభిప్రాయము!"

ఈ ప్రశ్న యెందులకో యామెకు బోధపడలేదు. కాని, "పొడుగుగాను—సన్నముగాను నుందురని నే ననుకొందును" అని యామె బదులు జెప్పెను.

"అలాగున గాదు సుమీ! పొట్టిగానుండును: తగుమాత్రమైన బొజ్జ గలిగి యుండును" అని సుబ్బరాజుగా రనిరి. అవునని, కాదని భార్యాభర్తలిట్లు సంభాషించుకొన్న పిమ్మట, భర్త—"దుర్గా! నేనన్న మాటయే నిజమగు నెడల— నదిగో—గోడబల్ల మీద బెట్టిన మద్దెల యున్నదే—అది గణగణ మ్రోగును" ఆసమయమునకు యేమి జరిగెనో మనకు తెలియదుగాని మద్దెల గణగణ మ్రోగెను. అంత సుబ్బరాజుగారు మహానందమున లేచి మద్దెలను క్రిందికి దింపి దానికి బూజులొనర్చి "పోతరాజు గారి మద్దెల" యని దానికి బేరిడిరి. ఆ నాటి నుండి భాగవతములోని గజేంద్ర మోక్షాది గాథలలోని పద్యము లన్నియు గీర్తనముగా పాడుకొనుచు నా మద్దెల వాయించుకొనుచుండెడివారు.

ఈ కథ జరిగి యానాటి కిరువ దేండ్లయినను నతిథులకు సుబ్బరాజుగారు దీనిని తప్పక వినిపించుచుండెడివారు. ఈ కథ చెప్పి —

పలికెడిది భాగవత మట,<br>
పలికించెడి వాడు రామభద్రుండ ట! నే<br>
బలికిన భవహర మగునట<br>
పలికెద వేరొండు గాథ పలుకగ నేలా!

అను పద్యమును చదివి—"ఆహా! మహానుభావుడు

నెంత మృదులముగా, నెంత లలితముగా, నెంత మనోహరముగా జెప్పినాడో? మా తండ్రి పోతరాజుగా రిప్పు డెక్కడ నుండునో యని కన్నుల నీరు జలజల రాల్చు చుండును.

కాల మొక్క రీతిగా గడవదు. వర్షములు వెనుక బట్టినవి. పంటలు తగ్గినవి. క్షామము తలసూపినది. సుబ్బరాజుగా రతిథుల కట్లే యున్నదానిలో నన్న దానము చేయుచున్నారు. క్రమక్రమముగా కర్పూరము వలె పాటి పొలము, ఇల్లు, పాత్ర సామగ్రి, నగలు అమ్మిన ద్రవ్యము హరించి పోయినది. దుర్గమ్మ మెడలో మంగళసూత్రము కూతురు మెడలో రూపు మిగిలినవి. ఒక నాటి మధ్యాహ్న మతిథులు వచ్చినారు. ఇంట నేమియు లేదు. ఒంటియందు మిగిలిన మంగళసూత్రము విప్పి, తాను పసుపు బొందు ధరించి, దుర్గమ్మ మంగళసూత్రము నమ్మి భర్త తెచ్చిన రెండు వరహాలతో నా యతిథులకు నన్నము బెట్టి, మిగిలినది సాయంత్ర మన్నాయి కొరకు నట్టే బెట్టి, యా రాత్రియే నెవ్వరితో జెప్పకుండ యూరు విడిచి పోవుటకు నేర్పాటుచేసినది. సుబ్బరాజుగారు నంగీకరించిరి.

ఇంతలో నా యూరిలో నున్న సంపన్న గృహస్థు డొక డీ యంశమును కర్ణాకర్ణిగా విని యాయన వద్దకు నా రాత్రియే వచ్చి—"సుబ్బరాజుగారూ! మీకు దుర్దినములు వచ్చినవి. దరిద్రత కంటె దుస్థితి లేదు. మిమ్ము నేను గనిపెట్టుదును. మీ రెక్కడికిని బోవలదు" అని వేడుకొనెను. ఆ మాటలు




విని సుబ్బరాజుగారు—"వోయబ్బ! దుష్ట దినములు మాత్రము మమ్మేమి చేయగలవయ్యా! దరిద్రము పోతరాజుగా రనుభవింప లేదా? ఆయన కంటె మే మెక్కువ వారమా? ధర్మ బుద్ధిచే నొకరు నా కింత పెట్టగా నేను దినువాడను కాను. పోతరాజుగారిని రక్షించిన యొంటిమిట్ట కోదండ రామమూర్తి మమ్మేల రక్షింప కుండును? అడవులబట్టి పోవుదుము.

నాయనా! పోతరాజుగారు—

"అడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు
రక్షితుండు మందిరమున జచ్చు" నని చెప్పినారు.

పానుగంటి లక్ష్మీనరసింహారావు

మమ్మొడ్డు పెట్టకుము. కాని నా దొక కోరికయున్నది. ఎవ్వరైన నతిథులు వచ్చు నెడల నీవు వారిని చేతనగు నంత వరకు నాదరించు చుండుము. పోతరాజుగారు సంతసింతురు" అని చెప్పి యాతని బంపివేసెను.

ఇదివరకు తాను వ్రాసిన తాటియాకు గ్రంథమును నటకవిగాద బదిలముగా దాచి, తాను వ్రాసిన పోతరాజుగారి భాగవతమును దేవతార్చనవు బెట్టెతో గూడ సంగవస్త్రమున జుట్టి తలపై పెట్టుకొని, పోతరాజుగారి మద్దెల వీపుపై గట్టుకొని, గంటము మొలలో దోపుకొని కూతురు నెత్తుకొని, భార్య చేయి పట్టుకొని—

శ్రీకంఠ చాపఖండన
పాకారి ప్రముఖ వినుతభండన, విలసత్
కాకుత్థ్స వంశ మండన

రాకేందుయశోవిశాల రామనృపాలా! అని పటించుకొనుచు వెడలిపోయెను. అది మహమ్మదీయుల రాజ్యము. నవాబుగారు జోడు గుర్రాల బగ్గీపై తను కాసాతోట నుండి నగరునకు బోవుచున్నారు. వెనుకతరపు సవార్లు, ముందరగా రవుతులు వచ్చుచున్నారు. ఆ దారినే వెడలుచున్న సుబ్బరాజుగా రవూంతవశంగా నవాబుగారి బగ్గిగుర్రముల కళ్లెము లను గట్టిగబట్టి దాని నాపివేసినారు. నవాబు పరివార మంతయు జుట్టుముాగినారు. సుబ్బరాజుగారు పట్టిన పట్టు విడువక నవాబుగారితో —

"నోయబ్బ! నీవేవటయ్యా! ఈ చుట్టుపట్ల

> **సహజ ధార**
>
> "భాగవత పద్యము లన్ని ఇతర పద్యములు నోటికి వచ్చిన వారు చాలామంది లేరనుట యతిశయోక్తి కాదు. ఇదంతయు పోతన యమృత లేఖినీ ప్రభావము.
>
> భాగవతమున కింతటి ప్రజాదరము అందలి భక్తి ప్రభావము వలననే గాదు, మంద్ర గంభీర గమనము గల యాతని శైలి వలనను వచ్చినది. అది సహజ ధారా విలసితము.
>
> ఆంధ్ర మహాభాగవతము పోతన మహాకవియై, మహా భక్తుడై ప్రజాహితమునకై సురభాష నుండి తెలుగు నేలకు దించుకొని వచ్చిన పారిజాతము."
>
> *-గడియారం వెంకట శేష శాస్త్రి*

పొలాల కంతకును రాజువు? సరేకాని, నా కేమైనను భత్య మేర్పాటు చేసి తాటాకు గ్రంథాలు వ్రాయించి రాదటయ్యా! నాకు జరుగుబాటుగ నుండును. నీకు క్యాతిగాను నుండును. సుఖముగా గూర్చుండి వ్రాయుదును. నీ కచ్చేరీ లోనికి నన్ను రానీయరని విన్నను జూచుటకు నిక్కడకు వచ్చినాను. ఎవ రేమి జెప్పు కొందురో వినవచ్చును గదయ్యా! బండి నిమ్మళముగా తోలించు కొనరాదయ్యా!" అని ఒకేధారగా గ్రుక్క విడువకుండ నిష్కల్మషముగ తన మనసులోని మాట లన్నియును వినిపించినాడు. నవాబుగారు విని నిశ్చేష్టితు లైనారు. కొంతవడికి తన్నైపే చూపులు విగిడ్చినట్లు సుబ్బరాజుగారు గ్రహించి నోయబ్బ! అదేమి చూపయ్యా!

కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే?
వా రేరీ? సిరి మూట గట్టుకొని పోవం జాలిరే? భూమిపై
పేరైనం గలదే? శిబిప్రముఖులున్ ప్రీతి న్యశస్కాములై
యీరే కోర్కులు వారల న్మరచిరే? యి క్కాలమున్ భార్గవా?

అని పోతరాజుగారు సెలవిచ్చిరయ్యా! అడుగకయడుగక నరువదేండ్ల కడిగినా నయ్యా! ఈ పొలాలన్నియు నూరకే నా కిచ్చిన నక్కరలేదు. వింటివా? నీ విచ్చు భత్యము నాకేమియు నక్కరలేదు. కొలువు చేయించుకోవయ్యా! నీ వే దిచ్చిన దానితో నొకపూట యతిథి కన్నముపెట్టి మిగిలిన గంజితో నా కూతును సంరక్షించుకొందును. నా మాటకేమి" అని గద్దించియడిగినట్లు చెప్పెను. నవాబుగారు విలువు గ్రుడ్లు వైచికొని చూచుచుండగా సుబ్బరాజుగారు—

"నీతో నా కేమి పోవయ్యా! రాజన్నప్పుడు పోతరాజు గారే రాజుగాని, నీ వెక్కడి రాజువయ్యా!" అని పలికి వెడలి పోవుచుండగా, నవాబుగారి భటు లాతని సున్నములో కెముక లేకుండ గొట్టి బాధలు


ఇంటి సినిమా యంత్రం

(SILENT MOVIE)

ధర రూ. 150



ప్రొజెక్టర్ మరియు ఫిలిం ధరల జాబితాతో కూడిన సమగ్ర కేటలాగ్ పుస్తకాన్ని మీ చిరునామాకు రిజిస్టర్డ్ పోస్టుద్వారా పంపడానికై రూ. 4-50 కు మని ఆర్డర్ పంపండి. ఇంగ్లీషులో మాత్రమే వ్రాయాలని విజ్ఞప్తి.

ఉత్పత్తి దారులు:

FILM COMPANY
(Established 1967)
Post Box No. 269
3, Thillaichidambara Nadar Street,
SIVAKASI-626123 Tamilnadu.

ఉగాది కార్డులు



SA-SUC/82-5

వినియోగదారులకు సెట్‌లు

| | | |
|---|---|---|
| కాఫీసెట్—(5 కార్డులు) | రు. | 9-00 |
| కాఫీడబుల్ సెట్—(10 కార్డులు) | రు. | 16-00 |
| ఎస్సార్టెడ్ సెట్—(6 కార్డులు) | రు | 8-00 |
| ఉగాదిసెట్—(11 కార్డులు) | రు. | 15-00 |

డీలర్లకు సెట్‌ల సౌకర్యం

| | | |
|---|---|---|
| కాఫీసెట్—60 కార్డులు | రు. | 65-00 |
| ఎస్సార్టెడ్ సెట్—72 కార్డులు | రు. | 65-00 |
| ఉగాదిసెట్—132 కార్డులు | రు. | 120-00 |

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌లుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి. లేనేలేదు.

Cards Crafts Classics
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002

పెట్టిరి. "రామ రామ" యని వాని నన్నింటి సహించి పోబోవుచుండగ, నొక భటు డాతని జందెము నుత్రెంపబోయెను. సుబ్బరాజుగారు నూటిగా వాని నెత్తిపై గంటముతో గొట్టెను. ఒక్క గంటపు పోటుతో వాడు గిల గిల కొట్టుకొని పడిపోయెను. సుబ్బరాజుగారిని నవాబు భటులు చెరసాలయం దుంచిరి.

విష్నావి, స్ఫోటకపు వ్యాధులచే నా రాజ్య మత్యంత భయంకరముగ నుండెను. కారాగారమునకు నలుబది బారల దూరమున నొక కానుగుచెట్టు గలదు.

అచట దుర్గమ్మ కూతురుతో కాయ కసరు దిని కాలక్షేపము చేయుచుండెను. తాను వానిచే బ్రతికి నను పిల్ల బ్రతుక గలదా! పిల్ల కొరకు నౌకరి ఇంట దాసిగా జేరి దుర్గ, తెల్లవారగనే వండి కూతురుకు బెట్టి మిగిలినది కారాగారముచెంత భర్తకడ నుంచె డిది. ఇట్లు కొన్ని దినములు జరుగ, పిల్లకు స్ఫోటకం వచ్చినది. కానుగుచెట్టు క్రింద ఈతాకుల నడుమ దుర్గ, పిల్లకొరకు కంటికి మంటికి నేకధారగా నేడ్చుచుండెను. సుబ్బరాజుగారు చెరసాలలో భీష్మ సప్తము పఠించుచున్నారు. కొంతసేపటికి పిల్ల మరణించినది. భార్యను చూచి సుబ్బరాజుగారు దుఃఖము నాపుకొని—"వోయబ్బ! ప్రపంచ మిట్టిదని యెవరెరుగరు! తొందర యేల? ఒంటిమెట్ట కోదండ రాము డిచ్చినాడు, ఆయనయే తీసికొన్నాడు. వోయబ్బ

## మధుర కవి

"ఏ కవిత యందును గానని మాధుర్య విలాసని కవిత యందు బొంగి పొరలు చుండును. భాగవతము నందు భక్తిని, వేదాంత మును ప్రబోధించు కథలు విశేషముగా గలవు. ఈ రెండునుబాటకుని హృదయమున దృఢముగ నాటుకొనునట్లు చేయుటలో నీ మహాకవి కడు నేర్పరి."

**- చాగంటి శేషయ్య**

★

**పోతన్న తెలుగుల పుణ్యపేటి**

**- విశ్వనాథ సత్యనారాయణ**

తన సొమ్ము తాను తీసికొనడేమి! పోతరాజుగారి మాటయందు నా కున్నట్లే నీకును ప్రమాణబుద్ధి యున్నది. కావున జెప్పెదను—

మచ్చిక వీరికెల్ల బహుమాత్రము చోద్యము! దేహి పుట్టుచుం
జచ్చుచు నుండ జూచెదరు చావక మానెడు వారి భంగివీ
చచ్చిన వారి కేడ్చెదరు చావును కొల్లక దాగవచ్చునే?
ఎచ్చట బుట్టె నచ్చటికి నేగుట నైజము ప్రాణికోటికిన్.

అందువలన మన యమ్మ వైకుంఠమున నున్నది. నే నెరుగుదును. రాత్రియే నాకు దెలిసినది" అని చెప్పి యామె నోదార్చెను.

ఇంతలో స్ఫోటకపు శవము నచ్చట యుంచరాదని చెరసాల భటులు గద్దించిరి. దుర్గమ్మ— అయ్యలారా! నా పిల్లకు దరువాతి కర్మ జరిపించుటకు గాసైన లేదు. నేనే నా చేతులతో ఈ కర్మ జరిపించవలెనా యని గోలుగోలున నేడ్చుచు బోయెను. ఆ యేడ్పునకు భర్తగుండెలే కావు, బ్రహ్మాండ మంతయు దల్ల డిల్లినది. మకరి పట్టి పీడించి నిర్వీర్యునిగ నొనర్చిన గజేంద్రుని మాడ్కి సుబ్బరాజుగా రున్నారు. అట్లే

లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె ప్రాణంబులన్
ఠావుల్ దప్పెను, మూర్ఛ వచ్చె దనువుం డస్సెన్ శ్రమం బయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెరుగ మన్నింపదగున్ దీనునిన్
రావే! యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా!

ఈ పద్యము జదువుకొనుచు శాంతి పడిరి.

సుబ్బారాజుగారి గంటపు దెబ్బ తిన్న భటుడు మరణించెను. ఖూసీ చేసినందులకు సుబ్బరాజుగారిని భీష్మైకాదశి దినమున విచారణకు దీసికొని రమ్మని

అంబడిపూడి
స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్
(కుటీర పరిశ్రమలు-ఆర్థిక సంపాదనావకాశాలు)
తక్కువ పెట్టుబడితో పెట్టుబడి లేకుండా చేయగల వ్యాపార, పరిశ్రమ పథకాల వివరాలు - కావలసిన ముడి సరుకు దొరికే అడ్రసులు - సరుకు నాణెం, తయారీ పరిశోధన చేసే ప్రభుత్వ లేబరేటరీ యితర ఆఫీసుల వివరాలు!
నిరుద్యోగ సమస్యకు 200 మార్గాలు
వెల 10/-

అంబడిపూడి
గృహవైద్యం
1001 - మందులు
మందులతో పనిలేని
మేగ్నెటిక్ చికిత్స
10

ఖరీదు. మనియార్డరు ద్వారా, పంపిన రిజిష్టర్డు పోస్టులో పంపుతాము
వి.పి.పి పద్ధతి లేదు

జలజ ప్రచురణలు
విజయవాడ - 3




అందరూ ఎరిగిన గుర్తించిన
శక్తినిచ్చే, ఫలితానిచ్చే ఒకాసా
ఉరుకులూ, పరుగులతో నేటి రెట్టించిన జీవితంలో, మీరు పోగొట్టుకునే శక్తిని...
ఒకాసావల్ల తిరిగి పొందగలుగుతారు మీరు.
ఒకాసా ప్రతి బిళ్ళలోనూ, శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలూ, 6 ఖనిజాలూ, 10 విటమిన్లూ, అపరూపమైన మూలికల సారమూ ఉంది, శక్తినిచ్చే మరే యితర టానిక్ అయినా దీనికి సాటిరాదిక. ఔషధయుక్తంగా ప్రభావితమైన, ప్రపంచ ప్రసిద్ధమైన ఒకాసా, మిమ్మల్ని శక్తితో, ఉత్సాహంతో నింపుతుంది, ప్రతిరోజూ, అదీ ప్రత్యేకమైన తీరులో, ప్రతిరోజూ.
20 రోజులకు పనికొచ్చే విలైన కొత్త ప్యాక్‌లో
పేరెన్నికగన్న మందుల దుకాణాలన్నిటిలోనూ దొరుకుతుంది.
ఒకాసా
ఒకాసాని గూర్చిన ఉచితపు పుస్తకం కోసం వ్రాయండి.
OKASA CO. PVT. LTD. Post Box No. 396, Bombay-400 001.
073

నవాబుగారి యాజ్ఞ య్యైనది. దుర్గమ్మ కంఠకు ముందే బేదులు ప్రారంభమ్మైనవి. ఒకనా డామె భర్త వద్దకు డేకురుకొనుచు వచ్చి తానిక బ్రతుకుట దుర్లభ మని కడసారి దర్శనమునకై వచ్చితిననెను. ఆమెను చూచి భర్త కొయ్యబారెను. ఒక్క నిము షమునకే తెలివి తెచ్చుకొని, యామెను చూచుసరికి, "శ్రీరామచంద్రా! మీ పాద సన్నిధినే మరణింప వలెనని యున్నది. కాని వ్యాధియు, భటులను నుండ నీయుట లేదు. న న్ననుగ్రహింపుడు. ఇవే నమస్కారములు" అని యామె యనుచు పతి కష్టముతో తిరిగి పోవుచుండెను. ఆమె యవస్థ జూచి, తన యవస్థ తలచుకొని సుబ్బరాజుగారు—

కల డందురు దీనుల యెడ
గల డందురు పరమయోగి గుణములపాలం
గలడందు రన్ని దిశలను
గలడు గలండనెడి వాడు కలడో, లేడో—

అని చదువుకొనుచు, నటు సందేహము గలిగినను వెనువెంటనే ధైర్యమునవలంభించి, నిశ్చల మనస్సుతో

నీ పాద కమల సేవయు
నీ పాదార్చకుల తోడి నెయ్యము నితాం
తాపార భూత దయయును
తాపస మందార నాకు నయ్యసేయగదే — అని

ధ్యానించు చుండెను.

నవాబుగారి కచ్చేరీ హాలులో సుబ్బరాజుగారు నేరస్తుని స్థానమున నిలువబడిరి. "నీ గంటము

## నిశ్చల భక్తి

"పుణ్య శ్రవణ కీర్తనీ యుండైన కృష్ణుండు దన కథలు వినువారి హృదయంబు లందు నిలిచి శుభంబు లాచరించు, నశుభంబులు పరి హరించు, నశుభంబులు నష్టంబులయిన భాగవత సేవా విశేషంబున నిశ్చల భక్తి యుద యించు, భక్తి కలుగ రజస్తమో గుణ ప్రభూ తంబులైన కామ లోభాదులకు వశంబు గాక చిత్తంబు సత్త్వ గుణంబున ప్రసన్నంబగు."

(భాగవతం-
-ప్రథమ స్కంధము)

దెబ్బచే మా భటుడు చనిపోయినాడు. కాబట్టి నీకు మరణ దండన ఏల విధింప కూడదో చెప్పుకొందువా? అని నవాబుగా రడిగిరి. సుబ్బరాజుగారు నిబ్బరముతో "హో యబ్బ! గంటపు దెబ్బకే చచ్చిపోయినాడయ్యా! గట్టిగా కొట్టనే లేదయ్యా! మాయబ్బ! యెన్ని గ్రంథములు వ్రాసిన గంటమయ్యా! ముందుజన్మ మున వాడు మంచి కవియై బుట్టును. న న్నడుగు టెందుకు? నీ ఇష్టము వచ్చినట్లు చేసికోవయ్యా! అడిగి యడిగి నీ నేమాత్రము చేయగలవయ్యా!

పో పో" అని కచ్చేరి నుండి పోవ బ్రయత్నింప భటు లాతని బట్టుకొనిరి. ఆతని తల నరకవలెనని నవాబుగా రాజ్ఞాపించిరి. భటులాతనిని దగ్గరనే యున్న వధ్య స్థానమునకు గొంపోయిరి. తలారి కత్తి చేతబట్టుకొని సుబ్బరాజుగారి మొగము వంకజూడగనే యాతని కొక విధమగు భయము కల్గెను. కత్తిపార నైచితా నా పని చేయజాలనని తలారి చెప్పెను. నవాబుగారు భటునితో సుబ్బరాజుగారి తల నరుకక పోయిన, నాతని తలయే నరికింతుమని బెదిరించిరి. చేయునది లేక భటుడు చేయెత్తి కత్తితో కంఠంపై నొక వ్రేటును వేసెను. కాని కంఠంపై గాయమ్మైన కాలేదు, తల తెగలేదు. అప్పుడు సుబ్బరాజుగారు— "హోయబ్బ, నీవలన గాదయ్యా! పోతనగారి భాగ వతము నా తలపై నుండగా, తల తెగుననియే యనుకొంటివయ్యా! నరకుట నీ తరమయ్యా! నన్ను వెనుకకు విరిచి కట్టిన కట్లు విప్పుము, చేతు లను విప్పుము. అప్పుడు నరకవచ్చును" అనెను.

నవాబు చేతులు విప్పుట కాజ్ఞ చేసిరి. సుబ్బరాజు గారి నెత్తిమీద నున్న భాగవతమును, కన్నుల నద్దు కొని, దానిని క్రిందపెట్టి ప్రదక్షిణ నమస్కారము లాచ రించి—"కోదండ రామప్రభో" అని యొక్క పెద్ద ధ్వని చేసి, చాప చుట్టగ బడి ప్రాణములు విడిచెను.

నవాబుగారికి కడుపులో చేయిపెట్టి కలచిన ట్లయింది. వారేడ్చిఏడ్చి తుదకు రామభక్తులైరి. పోతన భాగవత మహిమ యట్టిది. *


నా జుత్తును అశ్రద్ధ చేసి హాని తెచ్చుకోలేను నాకు శ్రీరామరక్ష
బెంగాల్ కెమికల్ వారి కేంథరిడిన్ సంరక్షణే!

60 ఏండ్లుకుపైనే విశ్వసించినది జుత్తన్నా, తలకట్టన్నా శ్రద్ధవహించే చాలామంది కేంథరిడిన్ వాడుతుంటారు. కేంథరిడిన్ అంటే వారికెంత నమ్మకమో నాకూ అంతే జుత్తు నాకు నచ్చినట్లు ఒత్తుగా, నిగనిగలాడుతూ అందంగా వుండి చందనపు సువాసనలను వెదజల్లుతుంది. జుత్తు జిడ్డు జిడ్డుగా వుండదు. మంచి తలకట్టుకు. జుత్తుకు యింతకంటే నాకేంకావాలి? దేశ ప్రజలందరికీ ప్రియమైనదాన్నే నేనూ వాడుతున్నాను.




బెంగాల్ కెమికల్ వారి
కేంథరిడిన్
హెయిర్ ఆయిల్

భారత దేశంలో అమ్మకం బ్రహ్మాండంగా వున్న హెయిర్ ఆయిల్

నాణ్యమైన దీన్ని వుత్పత్తి చేసేది బెంగాల్ కెమికల్ (భారత ప్రభుత్వముయొక్క సంస్థ)